సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి అభివృద్ధి

● బీఆర్ఎస్ హయాంలోనే యువత, మహిళలకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ● బీజేపీ, కాంగ్రెస్ వస్తే సింగరేణి గనులు ప్రైవేటీకరణ ● 16 శాతం నుంచి 32కు లాభాల వాటా పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే ● బీఆర్ఎస్ అభ్యర్థి, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

శ్రీరాంపూర్ ఓసీపీపై మహిళా కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

శ్రీరాంపూర్, నవంబర్ 20 : తెలంగాణలో సీఎం కేసీఆర్‌తోనే సింగరేణి అభివృద్ధి సాధ్యమైందనీ, యువతకు కారుణ్యం ద్వారా ఉద్యోగాలు వచ్చాయని మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఓసీపీపై టీబీజీకేఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తో ఉద్యోగాలు దొరికాయని, ఆర్థిక లాభాలు కలిగాయన్నారు. అన్ని విధాలా కార్మికులకు హక్కులు, సౌకర్యాలు కల్పిస్తున్న కేసీఆర్‌కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కోలిండియాలో సైతం లేని హక్కులను కార్మికులకు సాధించి పెట్టినట్లు తెలిపారు. కార్మికులు కష్టపడి, పోరాడి తెలంగాణ సాధించుకున్నందునే కార్మికులపై కేసీఆర్ ప్రేమతో కారుణ్య ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. దాంతో 16 వేల మంది కార్మికుల కుటుంబాల్లో యువతకు ఉద్యోగాలు దొరికాయన్నారు. సింగరేణిలో మహిళలకు ఉద్యోగాలు కల్పించామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వస్తే సింగరేణి గనులను ప్రైవేటీకరిస్తారని చెప్పారు. కార్మికులు పోరాడి ప్రైవేటీకరణ అడ్డుకున్నానని, సీఎం కేసీఆర్ కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అడ్డుకున్నారని చెప్పారు. కార్మికులకు వడ్డీలేని రూ.10 లక్షల గృహ రుణాలు చెల్లించినట్లు తెలిపారు. దాంతో ఏడాదికి రూ.50 వేల లాభం చేకూరుతుందన్నారు. కార్మికులకు 16 శాతం నుంచి 32 శాతానికి లాభాల వాటా చెల్లించారన్నారు. తెలంగాణ సీఎం హ్యాట్రిక్ ప్రభుత్వంలో సింగరేణి కార్మికులకు సంస్థ కల్పించే అలవెన్స్‌లు(పెర్క్స్)పై ఆదాయపు పన్ను రద్దుకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని చెప్పారు. కార్మికులకు 100కు పైగా హక్కులు, సౌకర్యాలు కల్పించారని చెప్పారు, సంక్షేమం, హక్కులు కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్‌రెడ్డి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి చాట్ల అశోక్, ఏరియా చర్చల ప్రతినిధులు వెంగళ కుమారస్వామి, పెట్టం లక్ష్మణ్, కాశీరావు, బ్రాంచ్ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం, పిట్ కార్యదర్శి కందుల శంకరయ్య, నాయకులు అన్వేశ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, అంజాద్ అలీ, భాస్కర్, జూనియర్ కేసీఆర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీపై మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

సింగరేణి కార్మికవాడల్లో బీఆర్ఎస్ ప్రచారం

సీసీసీ నస్పూర్, నవంబర్ 20: సింగరేణి కార్మికులు నివాస ముండే నాగార్జునకాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ కుర్మిళ్ల అన్న పూర్ణ ఆధ్వర్యంలో నాగార్జునకాలనీలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ కల్పించిన హక్కులు, సౌకర్యాలను కార్మిక కుటుంబాలకు వివరించారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కార్మికులకు మరిన్ని హక్కులు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి పద్మ, నాయకులు కుర్మిళ్ల మోహన్, గడ్డం మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ జబీన్‌హైమద్ ఆధ్వర్యంలో గాయత్రినగర్, వినాయకనగర్‌కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్డు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి, గెలిస్తే చేపట్టే అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టో అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గర్శె రామస్వామి, డాక్టర్ రాజు, మాడుగుల స్వామిదాస్, మాడుగుల కిరణ్, తదితరులున్నారు.

18వ వార్డులో ప్రచారం..

నస్పూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపల్ పరిధిలోని 18వ వార్డుకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక కౌన్సిలర్ కోడూరి లహరివిజయ్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, తదితర నాయకులు వాడల్లోని ఇంటింటికీ తిరిగి మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇచ్చిన హామీల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గర్శె రామస్వామి, నాయకులు నోముల నరేందర్, కందుల ప్రశాంత్, తదితరులున్నారు.

నస్పూర్ 18వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగార్జునకాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై కార్మికులకు మెడికల్ క్యాంపు
● హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోక్‌నాథ్‌రెడ్డి

శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై మాట్లాడుతు హెల్త్ ఆఫీసర్ లోక్‌నాథ్‌రెడ్డి

గనిపై మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్లు

శ్రీరాంపూర్, నవంబర్ 20 : సింగరేణి కార్మికులు ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోక్‌నాథ్‌రెడ్డి కోరారు. సోమవారం శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై కార్మికులకు ఆరోగ్య సదస్సు నిర్వహించారు. అనంతరం కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గుండె నొప్పి లాంటివి వస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన శైలీ పాటించాలని కోరారు. అధిక బరువు లేకుండా చూసుకోవాలని, పౌష్టిక కరమైన ఆహారం , పండ్ల రసాలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజూ 45 నిమిషాలు వ్యాయామం, నడక అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సాయిప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవి శంకర్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్, సీనియర్ పీఓ సంతన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

● డీఈవో యాదయ్య

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో డీఈవో యాదయ్య

మంచిర్యాల అర్బన్, నవంబర్ 20 : మంచిర్యాల జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని సీసీఆర్టీలో ఈ నెల 15, 16 తేదీల్లో రాష్ట్ర స్థాయి కళోత్సవాల్లో జిల్లా నుంచి పది అంశాల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. ఇండి జీనియస్ టాయ్స్ అండ్ గేమ్స్ అంశంలో బాలికల విభాగంలో ఎన్ బిందుప్రియ (9వ తరగతి, జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి), బాలుర విభాగంలో జీ నరేందర్ (9వ తరగతి, జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి), సోలో డ్రామా బాలికల విభాగంలో మనీషా సన (9వ తరగతి, కేబీజీవీ మంచిర్యాల), ఇన్‌స్ట్రుమెంట్ మ్యూజిక్ మెలోడి బాలుర విభాగంలో రత్నకుమార్ ద్వితీయ స్థానం(జడ్పీహెచ్ఎస్ బజారు ఏరియా, బెల్లంపల్లి), శాస్త్రీయ నృత్యం బాలుర విభాగంలో అమిత్ కుమార్ తృతీయ(స్టేట్ స్కూల్ జన్నారం), విజువల్ ఆర్ట్స్ 3డీలో జీ స్ఫూర్తి (కేజీబీవీ బెల్లంపల్లి) కన్సోలేషన్ బహుమతి సాధించారన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి షీల్డ్, క్యాష్ అవార్డును సొంతం చేసుకున్నారన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు కళోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించిన సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పద్మజ, గైడ్ టీచర్స్ రత్నం, నర్మద, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక...

రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్ బిందుప్రియ (9వ తరగతి, జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి), జీ నరేందర్ (9వ తరగతి, జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి), మనీషా సన (9వ తరగతి, కేబీజీవీ మంచిర్యాల)లు ఢిల్లీలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారని డీఈవో యాదయ్య తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల హెచ్ఎంలు వెంకటేశ్వర స్వామి, స్వప్న, గైడ్ టీచర్స్ బండ శాంకరి, ఆసియాను అభినందించారు. వీరిని జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించేలా తీర్చిదిద్దాలని కోరారు.

క్షయవ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భీమిని, నవంబర్ 20 : క్షయవ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భీమిని ఆరోగ్య కేంద్రం వైద్యుడు కృష్ణ అన్నారు. సోమవారం భీమిని పీహెచ్‌సీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 66 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రెండు వారాలు మించి దగ్గు , కల్లే రావడం, చెమటలు పట్టడం , జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే పీహెచ్‌సీకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఉమా శంకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీవోఈలో బాలల హక్కుల దినోత్సవం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 20: బెల్లంపల్లి సీవోఈలో సోమవారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ ఐనాల సైదులు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రత్యేకమైన కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, లైబ్రేరియన్ కౌసర్, శ్యామ్‌సుందర్, ప్రవంతి,విద్యార్థులు పాల్గొన్నారు.

టోంకిని పాదయాత్రకు తరలిన భక్తులు

తాండూర్, నవంబర్ 20 : మండలంలోని అచ్చలాపూర్, పలు గ్రామాల నుంచి సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) మండలంలోని టోంకిని గ్రామంలోని సిద్ధి హనుమాన్ ఆలయానికి మహాపాదయాత్రకు పలువురు భక్తులు తరలివెళ్లారు.